# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 146 బుధవారం 11-03-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## 150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం, ప్రత్యేకతలివే..

# గాంధీ సరోవర్ ప్రాజెక్ట



మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం బాపూఘాట్ వద్ద రూ. 400 కోట్లతో 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును చేపట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు సంబంధించిన డీపీఆర్ రెడీ అయింది. 150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం, మ్యూజియం, 'లండన్ ఐ' తరహాలో చరఖా రంగుల రాట్నం ఈ ప్రాజెక్టు ప్రధాన ఆకర్షణలు. మూసీ నదిపై 15 వంతెనలు, సైక్లింగ్ ట్రాక్‌లు, బోటింగ్, పర్యాటక హంగులను ఏర్పాటు చేస్తూ డీపీఆర్ సిద్ధం చేశారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ప్రవహించే మూసీ నదిని అందంగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మురుగు, వ్యర్థాలతో ప్రవహిస్తున్న మూసీ నదిని ప్రపంచ స్థాయి పర్యాటక, ఆర్థిక కేంద్రంగా మార్చటమే లక్ష్యంగా సర్కార్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టింది. ఈ చర్యలో భాగంగా.. బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌ను సైతం చేపడుతోంది. ఈ మేరకు తాజాగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(MRLDCL) డీపీఆర్‌ను సిద్ధం చేసింది. బాపూఘాట్ వద్ద 150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం నిర్మాణం కానుంది. మూసీ నదికి రెండు వైపులా విశాలమైన రోడ్లు, నది పొడవునా ఆకట్టుకునే పార్కులు ఏర్పాటు కానున్నాయి. బాపూఘాట్ వద్ద ప్రభుత్వానికి 60 ఎకరాల భూమి భూమి ఉంది. ఇందులో 34 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్లతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు రాబోతుంది. 100 మీటర్ల ఎత్తు వరకు పలు అంతస్తుల్లో టవర్ కట్టి అందులో సమావేశ గదులు, మ్యూజియం, గాంధీ చరిత్రపై ప్రదర్శనశాల, కార్యాలయాలు ఏర్పాటు చేస్తారు. ఈ టవర్‌పై 35-50 మీటర్ల ఎత్తున గాంధీ విగ్రహం కొలువుదీరనుంది. గాంధీ విగ్రహం వెనుక లండన్ థేమ్స్ నది ఒడ్డున కనిపించే 'లండన్ ఐ'ను పోలిన రంగుల రాట్నం ఏర్పాటు చేయనున్నారు. గాంధీ స్మృతుల్లో ఒకటైన చరఖాను తలపించేలా ఈ నిర్మాణం కనిపించనుంది. పక్కనున్న 98 ఎకరాల డిఫెన్స్ భూములను సేకరించే ప్రక్రియ ప్రస్తుతం పురోగతిలో ఉందని అధికారులు చెబుతున్నారు. మూసీలో నిత్యం మంచినీటిని ప్రవహింపజేయడంతోపాటుగా నదికి రెండు వైపులా ఉన్న పరీవాహక ప్రాంతాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు మొత్తంగా 15 వంతెనలు నిర్మిస్తారు. ఒకవైపు 100 అడుగుల రోడ్డు, మరోవైపు 80 అడుగుల రోడ్డు నిర్మించనున్నారు. దాంతో పాటుగా కాలిబాట, సైక్లింగ్ ట్రాక్, ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తారు. నదిలో పూడికను తొలగించి, అంచులను సరిచేసి కొన్ని ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేస్తారు. పిల్లల పార్కులు, హోటళ్లు, వేడుకలు నిర్వహించుకునేలా యాంఫీ థియేటర్లు ప్రాజెక్టులో భాగం కానున్నాయి. మూడు, నాలుగు చోట్ల చిన్నపాటి ఆనకట్టలనూ కూడా నిర్మిస్తారు. గాంధీ సరోవర్‌లో బోటింగ్ సదుపాయం కూడా ఉండనుంది.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణ విజయవంతం చేయాలి.





రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

క్రైం కౌంటర్ న్యూస్, మార్చి 10 ( గురునాథం జిల్లా బ్యూరో)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీన మొదలై మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్యం, అరైవ్అలైవ్, పోలీస్క్షేమం , పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో వారు నిర్వర్తించవలసిన విధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. శిక్షణలో ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలు, అర్హులైన ప్రజలకు అదే విధంగా అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేయాలని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక , రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్ & మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించాలని తెలిపారు. సులభంగా అర్థమయ్యే రీతిలో మాస్టర్ ట్రైనర్ల సహాయంతో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సీతారామారావు, సిపిఓ కిషన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లాఅధికారులు,హౌ పోమున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీ ప్రారంభోత్సవం.





క్రైం కౌంటర్ న్యూస్, మార్చి 10 ( గురునాథం జిల్లా బ్యూరో)

హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల రెండవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.

మంగళవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ ని, ఇందిరమ్మ ఇండ్ల బ్లాకులు, అంతర్గత రోడ్లు, సభాస్థలిని, మొక్కలు నాటడం, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సిద్ధార్థ, పిడి హార్టికల్చర్ నాగయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, ఈఈ మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో బీసీలకు 50వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు మార్చి 10 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో, బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఆధ్వర్యంలో చిలుకూరు మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లుట్ల కనకయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి సబ్ ప్లాన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని బీసీల సంక్షేమానికి,అభివృద్ధికి బడ్జెట్లో 50వేల కోట్ల రూపాయలు కేటాయించి వాటిని నిష్పక్షపాతంగా ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. బిసిల సంక్షేమానికి ప్రతి సంవత్సరం 20వేల కోట్లు రూపాయలు ఐదు సంవత్సరాలకు లక్ష కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీలన్నీ కాగితాలకే పరిమితం అయినాయని వారు దుయ్యబట్టారు. గత రెండు బడ్జెట్లలో 40 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం 20 వేల కోట్లు మాత్రమే కేటాయించి మరల వాటిలో 5వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. మాయ మాటలతో బీసీలను ఇంకా ఎంతకాలం వంచించే ప్రయత్నం చేస్తారని ప్రశ్నించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల రెవెన్యూ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ పుష్పలత గారికి వినతి పత్రం అందించారు. ఈ ధర్నాలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ,చిలువేరు ఆంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, బాలబోయిన మహేష్, మాదారపు కొండలు, కొండ రాములు, దొడ్డ నాగేశ్వర్ రావు, మాదారపు లక్ష్మయ్య, షేక్ జానీ, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, షేక్ కాజా, కొడారు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదానం





క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు మార్చి 10 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో ని కాల్వొడ్డు, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు , ఆంజనేయ స్వామి వారి కి ఆకు పూజలు చేయడం జరిగింది. మధ్యాహ్నం భక్తులు కు అన్నదానం చేయించిన దాతలు హుజూర్ నగర్ వాస్తవ్యులు వాస్తవ్యులు శ్రీ మట్టా ఫణీంద్ర రెడ్డి త్రివేణి, దంపతులు, సాన్విత్ రెడ్డి, ..కొండల్ రెడ్డి వెంకట్రావమ్మ.కుటుంబ సభ్యులు స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేసినారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, సమ్మిరెడ్డి, లక్ష్మయ్య, చలమయ్య శ్రీను, వీరభద్రం, చంద్రయ్య, రోజా భవానీ, లక్ష్మీ, లావణ్య, మంగమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు. అన్నదానం చేయించిన దాతలు కు ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు శ్రీమాన్ చించాపట్నం రజనీ కాంత్ ఆచార్య వారు అన్నదాతలకు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి స్వామి వారి దివ్య ఆశీస్సులతో అందజేశారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ మార్చి 10 కోదాడ నియోజకవర్గం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలో99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు.రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ గెజిటెడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం" 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ.




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 10 ( గురునాథం జిల్లా బ్యూరో )

స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "తెలంగాణ గెజిటెడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం" 2026 డైరీ మరియు క్యాలెండర్ ని కళాశాల ప్రిన్సిపల్ హదాసరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు పదోన్నతులు కల్పించడంలోనూ, అధ్యాపకుల సర్వీస్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మరియు సంఘం యొక్క ప్రతి ప్రాథమిక సభ్యుని సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న సంఘం యొక్క రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారికి అధ్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చందా అప్పారావు, సైదిరెడ్డి, నిర్మల కుమారి, మాతంగి యాకోబు, శ్రీలత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో గత నాలుగు నెలలుగా ఫస్ట్ వార్డ్ లో నీటి సమస్యను పరిష్కరించమని గ్రామపంచాయతీ కార్యదర్శి కి విన్నపం



ఇంతవరకి సమస్య పరిష్కారం కాలేదని ఫస్ట్ వార్డ్ మహిళలు బిందెలతో నిరసన

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు మార్చి 10 చిలుకూరు మండల రిపోర్టర్

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామ పరిధిలోని గత నాలుగు నెలలుగా 1ర్ ఝతీసలో నీటి సమస్యను పరిష్కరించమని గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం విన్నవించుకున్నా ఇంతవరకీ సమస్య పరిష్కారం కాలేదు మరొకసారి స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం నందు ఫిర్యాదు చేయడం జరుగుతుంది. అని వారు ఆరోపించారు. దీనిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# కోదాడ మండల అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి సాధ్యం.



సర్పంచ్ పాలకి సురేష్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ద్వారకుంట. మార్చి 10 ( గురునాథం జిల్లా బ్యూరో )

కోదాడ మండల అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సాధ్యమని దొరకుంట సర్పంచ్ పాలకు సురేష్ అన్నారు. మండల పరిధిలోని దొరకుంట నుండి కాపుగల్లు రోడ్డు 14 కోట్లతో డబల్ రోడ్ గా శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలవా, బొకేతో ఘనంగా సత్కరించిన సర్పంచ్ పాలకే సురేష్ గ్రామ పెద్దలు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దొరకుంటకు కాపుగల్లు కు ఎనలేని సంబంధాలు ఉన్నాయని ఆ సంబంధాలు కొనసాగాలంటే రహదారులు ప్రధానమని అలాంటి రహదారిని 14 కోట్లతో డబల్ రోడ్డుగా శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, పత్తిపాక కృష్ణ, ఒగ్గు నాగేంద్రబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన.

సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మర్చి 10 ( గురునాథం జిల్లా బ్యూరో)

గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ప్రజా పాలన కార్యక్రమానికి ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంపీఓ రాంబాబుని గ్రామానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధికారులతో కలిసి గ్రామంలో ఉన్న పలు ముఖ్యమైన పనులను పరిశీలించారు. త్వరలో జరగనున్న శ్రీ వర వర రంగనాయక స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి కావలసిన వాటర్ ఫెసిలిటీ,రవాణా సౌకర్యాలు, శాంతి భద్రతలు, హెల్త్ క్యాంప్, గురించి అధికారులను అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఉన్న నర్సరీ, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ను సందర్శించి అక్కడి బోధనా విధానం 10వ తరగతి విద్యార్థుల పరీక్షల సిద్ధత గురించి టీచర్లను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు. గ్రామంలోని వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అక్కడి సేవల పరిస్థితిని తెలుసుకున్నారు. మహిళల సాధికారత కోసం గ్రామంలో ఎస్ హెచ్ జి పొదుపు సంఘాల మహిళల కోసం నిర్మించబడుతున్న మీటింగ్ హాల్ పనుల గురించి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య గారు అధికారులకు వివరించారు. తదుపరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామంలో ఉన్న వివిధ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజల అవసరాల గురించి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అధికారులకు సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం గణపవరం గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత రెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మీ, జిపిఓ అన్నపూర్ణ, 9వ వార్డు మెంబర్ బండి చిన కోటయ్య, కాసాని శ్రీను, పోశం శ్రీను, కొండ ధనమూర్తి, బలుగూరి నాగస్వరప్, ఇర్ల నర్సిరెడ్డి, శ్యామకురి గురవయ్య, జంగం గాంధీ, అమరబోయిన లక్ష్మయ్య, పోశం కృష్ణయ్య, శెట్టి అప్పారావు,పిడమర్తి పుల్లయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10 రోజుల మగబిడ్డను అమ్మేసిన కసాయి తల్లి..



మద్యానికి బానిసైన ఓ తల్లి.. తన కన్నబిడ్డను అమ్మేసిన సంఘటన తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఓ మహిళ.. ఒక వ్యక్తితో సహజీవనం చేస్తూ.. వారిద్దరు మద్యానికి అలవాటయ్యారు. ఈ క్రమంలోనే వారిద్దరూ కలిసి 10 రోజుల క్రితం పుట్టిన మగ బిడ్డను అమ్మేశారు. అయితే అంగన్వాడీ టీచర్కు వచ్చిన చిన్న అనుమానం కాస్తా.. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఈ వ్యవహారం మొత్తం బయటికి వచ్చింది. మెదక్ జిల్లాలో మానవత్వం మంటకలిసే సంఘటన చోటు చేసుకుంది. మద్యానికి బానిసై.. డబ్బు లేకపోవడంతో.. కన్న కొడుకును విక్రయించిన ఘటన ఇప్పుడు అందర్నీ తీవ్రంగా కలిచివేస్తోంది. పుట్టి 10 రోజులు కాకుండానే ఆ మగబిడ్డను డబ్బుల కోసం అమ్మేయడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హవేలి ఘన్పూర్లో జరిగిన ఈ ఘటన అక్కడి అంగన్వాడీ టీచర్ తీగ లాగితే బయటికి వచ్చింది. పుట్టిన బిడ్డ కోసం గుడ్లు, ఇతర ఆహార పదార్థాలు తీసుకెళ్లేందుకు ఆ చిన్నారి తల్లి రాకపోవడంతో.. ఆమె ఇంటికి వెళ్లిన అంగన్వాడీ టీచర్.. విచారణ జరపగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ శిశువును రక్షించి.. అధికారులకు అప్పగించారు. హవేలి ఘన్పూర్లోని లింగసానిపల్లి తండాకు చెందిన మంజుల అనే మహిళ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిపారు. మద్యం సేవించేందుకు డబ్బులు లేకపోవడంతో ఆ కసాయి తల్లి కన్నబిడ్డను అమ్మేసింది. ఫిబ్రవరి నెల 10వ తేదీన మంజులకు మగ బిడ్డ పుట్టాడు. అయితే గత కొన్నేళ్లుగా మహిపాల్ అనే వ్యక్తితో మంజుల సహజీవనం సాగిస్తోంది. ఈ క్రమంలోనే వీరిద్దరూ కలిసి మద్యం సేవిస్తూ.. దాన్నే అలవాటుగా మార్చుకున్నారు. మద్యం కొనేందుకు డబ్బులు లేకపోవడంతో.. న ప్రియుడు మహిపాల్తో కలిసి మంజుల తన పసిబిడ్డను అమ్మకానికి పెట్టింది. ఈ క్రమంలోనే కామారెడ్డికి చెందిన ఒక జంటకు తన బిడ్డను అమ్మేందుకు బేరం కుదుర్చుకుంది. ఆ దంపతులు రూ.1.70 లక్షలు ఇచ్చి.. మంజుల నుంచి ఆ మగబిడ్డను తీసుకెళ్లారు. అయితే బాలింతగా ఉన్న మంజులకు రావాల్సిన గుడ్లు, పౌష్టికాహారం తీసుకోవడానికి.. ఆమె రాకపోవడంతో అంగన్వాడీ టీచర్కు అనుమానం వచ్చింది. ఈ క్రమంలోనే మంజుల ఇంటికి వెళ్లి విచారణ చేసిన అంగన్వాడీ టీచర్.. పసిబిడ్డను అమ్మేసిన విషయాన్ని గుర్తించింది. అంగన్వాడీ టీచర్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు రంగంలోకి దిగారు. ఆ పసిబిడ్డను కొనుగోలు చేసిన దంపతుల నుంచి స్వాధీనం చేసుకుని..

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.




జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 10 ( గురునాథం జిల్లా బ్యూరో )

99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, అనంతగిరి. మార్చి 10 కోదాడ నియోజకవర్గ ప్రతి నిధి

తేదీ. 10-03-2026 మంగళవారం నాడు ఉదయం సమయంలో జగ్గయ్యపేట సమీపంలో గల మల్కాపురం వాగు నుండి మాతంగి కోటి మరియు అతని డ్రైవర్ గోగుల నాగయ్య, లింగబోయిన రమేష్ మరియు అతని డ్రైవర్ ఆంబోజు ప్రవీణ్ లు ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను దొంగతనంగా తమ యొక్క ట్రాక్టర్లలో తరలిస్తుండగా తమరబండపాలెం గ్రామ శివారులో గల గొండ్రియాల రోడ్డున గల బైపాస్ వద్ద పట్టుబడి చేసి ఆ రెండు ట్రాక్టర్లు ఏపీ- 24 టి సి -5429 మరియు ఏపీ 20- ఏపీ 7349 లపై కేసులు నమోదు చేసినట్లుగా అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ గారు తెలిపినారు.

# హైదరాబాద్‌లోనూ హోటళ్ల బంద్..?



పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. ఫలితంగా కమర్షియల్ సిలిండర్ల కొరత ఏర్పడి హోటల్ రంగం సంక్షోభంలో పడింది. ముఖ్యంగా హైదరాబాద్లోని 6 వేల హోటళ్లపై దీని ప్రభావం పడుతుండటంతో బెంగళూరు తరహాలో సమ్మెకు సిద్ధమవుతూ తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అత్యవసర భేటీ అయ్యింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్ దేశంపై ఇజ్రాయెల్–అమెరికా కలిసి సంయుక్తంగా దాడులు చేస్తోంది. ఇరాన్ కూడా ప్రతి దాడులకు దిగుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలతో పాటు, చమురు క్షేత్రాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. ఫలితంగా యుద్ధ ప్రభావం వివిధ దేశాలపై పడుతోంది. భీకర దాడుల వల్ల అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా తగ్గిపోయింది. పశ్చిమాసియా యుద్ధం సెగ మన దేశంలో గ్యాస్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మెట్రో నగరాలైన ముంబై, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నాయి. గ్యాస్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడటంతో.. దేశీయ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గృహ వినియోగదారులకు అంటే డొమెస్టిక్ సిలిండర్లు, రైతులకు అవసరమైన ఎరువుల తయారీ ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్లకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. సరఫరాలో ఎటువంటి అడ్డంకులు కలగకుండా ఉండేందుకు చమురు శుద్ధి సంస్థలపై ఇప్పటికే ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం హోటల్ పరిశ్రమను తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్యాస్ కంపెనీలు డొమిస్టిక్ సిలిండర్లకు ప్రాధాన్యం ఇస్తుండటంతో కమర్షియల్ సిలిండర్ల సరఫరా గణనీయంగా తగ్గింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు నిర్వహణ భారంగా మారింది. కమర్షియల్ సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లలో పొయ్యి వెలగని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే చెన్నై హోటల్స్ అసోసియేషన్ ఈ సంక్షోభంపై కేంద్రానికి మొరపెట్టుకుంది. బెంగళూరులో హోటల్స్ యాజమాన్యాలు హోటళ్లు, రెస్టారెంట్లు మూసేసి సమ్మెకు దిగి నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముంబైలోనూ 20 శాతం మేర హోటళ్లు మూతపడ్డాయి. తాజాగా.. ఈ గ్యాస్ కొరత వేడి తెలంగాణకు కూడా తాకింది. రాష్ట్రంలో కమర్షియల్ సిలిండర్ల కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తూ తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అత్యవసరంగా సమావేశమైంది.



# టీ20 వరల్డ్ కప్ నుంచి శ్రీలంక ఔట్..సెమీస్‌కు చేరువైన న్యూజిలాండ్

టీ20 ప్రపంచకప్ 2026 నుంచి శ్రీలంక నిష్క్రమించింది. సెమీస్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 61 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. సూపర్-8లో వరుసగా రెండో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. మరోవైపు సూపర్-8లో తొలి విజయాన్ని నమోదు చేసిన న్యూజిలాండ్ గ్రూప్-2 పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. సెమీస్ అవకాశాలను గణనీయంగా పెంచుకుంది. టీ20 ప్రపంచకప్ 2026 ఎడిషన్‌లో న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు చేరువైంది. బుధవారం కొలంబోలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం శ్రీలంకను 107/8 పరుగులకు పరిమితం చేసింది. దీంతో రెండు మ్యాచ్‌లలో మూడు పాయింట్లతో గ్రూప్-2 పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానానికి చేరింది. సెమీస్ అవకాశాలను గణనీయంగా మెరుగుపర్చుకుంది. మరోవైపు వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడిన శ్రీలంక టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఏదీ కలిసిరాలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే పతుమ్ నిస్సాంక గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లెవరూ కూడా క్రీజులో నిలబడలేకపోయారు. కుశాల్ మెండిస్ (22 బంతుల్లో 11 రన్స్), చరిత్ అసలంక (9 బంతుల్లో 5 రన్స్), రత్నాయకే (18 బంతుల్లో 10 రన్స్), దసున్ శనక (3), హేమంత (3) దారుణంగా విఫలమయ్యారు. దీంతో ఏ దశలోనూ శ్రీలంక పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు 107/8కు పరిమితమై, 61 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఓ దశలో 84/6తో పీకల్లోతు కష్టాల్లో పడ్డ కివీస్‌ను.. కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (26 బంతుల్లో 47 రన్స్), మెక్‌కోంచీ (23 బంతుల్లో 31 రన్స్) ఆదుకున్నారు. ఇక సూపర్-8లో పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఇరు జట్లకు ఒక్కో పాయింట్ దక్కింది. మంగళవారం నాటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానానికి పడిపోయింది. తాజా విజయంతో న్యూజిలాండ్ రెండో ప్లేసును సుస్థిరం చేసుకుంది. గ్రూప్-2 నుంచి ఇప్పటికే ఇంగ్లాండ్ సెమీఫైనల్ చేరింది. ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే.. ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా టేబుల్ టాపర్‌గా న్యూజిలాండ్ సెమీస్‌లోకి అడుగుపెడుతుంది. ఓడిపోతే.. ఇతర మ్యాచ్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.





## జింబాబ్వే తో మ్యాచ్.. భారత్‌కు గుడ్‌న్యూస్..



టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వేతో సూపర్-8 మ్యాచ్‌కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్! జింబాబ్వేతో మ్యాచ్ గురువారం చెన్నై వేదికగా జరగనుండగా.. ఈ మ్యాచ్ కోసం తాజా పిచ్‌ను ఉపయోగించనున్నట్లు సమాచారం. పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌పై ఈ మ్యాచ్ నిర్వహిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే ఈ మ్యాచ్‌లో భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశం ఉందని సమాచారం. టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా గురువారం.. జింబాబ్వేతో తలపడనుంది. సూపర్-8 తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో పరాజయం పాలైన భారత్.. సెమీఫైనల్ రేసులో వెనకబడిపోయింది. ఇప్పుడు కేవలం మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలవడమే కాకుండా.. మిగతా జట్ల ప్రదర్శన లేదా భారీ పరుగుల తేడాతో విజయం అవసరమైంది. అయితే జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్ అందింది! చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా గురువారం భారత్, జింబాబ్వే మ్యాచ్ జరగనుంది. దీనికోసం ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌ను కాకుండా.. తాజా పిచ్‌ను వినియోగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ పిచ్‌ను ఇన్ని రోజులూ దేశవాళీ మ్యాచ్‌ల కోసం వినియోగించలేదని తెలుస్తోంది. ఆ పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, బంతి బ్యాట్ మీదకు చక్కగా వస్తుందని సమాచారం. దీంతో భారత్, జింబాబ్వే మ్యాచ్‌లో భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం టీమిండియా నెట్ రన్‌రేట్ -3.800గా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రన్‌రేట్‌ను మెరుగుపర్చుకోవాలంటే జింబాబ్వేపై కనీసం 100కు పైగా పరుగుల తేడాతో గెలవాల్సి ఉంటుంది. అలా కాకుండా జింబాబ్వే ఫస్ట్ బ్యాటింగ్ చేస్తే.. కనీసం 15 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించాలి. అప్పుడే భారత జట్టు నెట్‌రన్‌రేట్ పెరుగుతుంది. ఇలాంటి సమయంలో చెన్నై పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉండనుందనే వార్త.. అభిమానుల్లో సంతోషం నింపుతోంది. మరి దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో విఫలమైన భారత బ్యాటర్లు జింబాబ్వేపై ఎలాంటి ప్రదర్శన చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఇక సూపర్-8 మ్యాచ్‌లలో భాగంగా గ్రూప్-2 నుంచి ఇంగ్లాండ్ సెమీఫైనల్ చేరింది. దీంతో ఈ ఎడిషన్‌లో సెమీస్ చేరిన తొలి జట్టుగా ఆ జట్టు అవతరించింది. సెమీస్ చేరే మిగతా మూడు జట్లు ఏవి అనేది తేలాల్సి ఉంది. గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ సైతం రేసులో ఉన్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌లలో భారీ తేడాతో భారత్ గెలిస్తే.. ఈ రెండు జట్లలో ఒక దాన్ని వెనక్కి నెట్టే అవకాశం ఉంది.


## హీటెక్కిన రంజీ ట్రోఫీ ఫైనల్..



రంజీ ట్రోఫీ ఫైనల్‌లో జమ్మూ కశ్మీర్ కెప్టెన్ పరాస్ డోగ్రా, కర్ణాటక ఫీల్డర్ కేవీ అనీష్‌పై హెడ్‌బట్ చేయడంతో వివాదంలో చిక్కుకున్నాడు. స్లెడ్జింగ్ కారణంగా ఆగ్రహించిన డోగ్రా ఈ చర్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు గాను అతడిపై మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించే అవకాశం ఉంది. అయితే అధికారులు దీన్ని మ్యాచ్ ఉత్కంఠలో జరిగిన చర్యగా భావిస్తున్నారు. ఈ సంఘటన జమ్మూ కాశ్మీర్ ఆటతీరును పెద్దగా ప్రభావితం చేయలేదు. సహిల్ లోత్రా పోరాట ఇన్నింగ్స్‌తో జట్టు 584 పరుగులు చేసింది. హుబ్లీ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్‌లో ఊహించని ఉద్రిక్తత ఘటన చోటు చేసుకుంది. జమ్మూ కశ్మీర్ జట్టు కెప్టెన్ రపాస్ డోగ్రా.. మ్యాచ్ రెండో రోజు కర్ణాటక సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ కేవీ అనీష్‌తో జరిగిన ఘర్షణ కారణంగా తన మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా చెల్లించాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడింది. మొదటి రోజు 9 పరుగుల వద్ద గాయంతో రిటైర్ అయిన డోగ్రా, రెండో రోజు మళ్లీ బ్యాటింగ్‌కు దిగిన సమయంలో కర్ణాటక ఫీల్డర్ల నుంచి స్లెడ్జింగ్ ఎదుర్కొన్నాడు. ముఖ్యంగా సిల్లీ పాయింట్‌లో ఉన్న అనీష్ మాటలు డోగ్రాను తీవ్రంగా ఆగ్రహానికి గురి చేశాయి. 101వ ఓవర్‌లో ప్రసిద్ధ్ కృష్ణ వేసిన షార్ట్ బంతికి ఎడ్జ్ తగిలి ఫోర్ వెళ్లిన తర్వాత, మాటల యుద్ధం మరింత పెరిగింది. ఆ సమయంలో డోగ్రా నేరుగా అనీష్ వద్దకు వెళ్లి హెల్మెట్‌పై హెడ్‌బట్ చేయడంతో మైదానంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే మయాంక్ అగర్వాల్ జోక్యం చేసుకుని ఇద్దరినీ పక్కకు తీశాడు. ఆ వెంటనే కర్ణాటక కెప్టెన్ దేవదత్ పడిక్కల్‌తో పాటు అంపైర్లు రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మ్యాచ్ రిఫరీ నారాయణన్ కుట్టీ అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉన్నప్పటికీ, ఈ ఘటనకు డోగ్రాపై ఫైన్ ఖరారు కావడం ఖాయమని తెలుస్తోంది. అయితే ఇది ఉద్దేశపూర్వక దాడి కాదని, మ్యాచ్ ఉత్కంఠలో జరిగిన చర్యగా అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటన జమ్మూ కశ్మీర్ ఆటతీరుపై పెద్దగా ప్రభావం చూపలేదు. మూడో రోజు లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సాహిల్ లోత్రా 138 బంతుల్లో 72 పరుగులతో జట్టును నిలబెట్టాడు. దీంతో జమ్మూ కశ్మీర్ 584 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం డోగ్రా 70 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడగా, శ్రేయాస్ గోపాల్ అతడిని ఔట్ చేశాడు. ఈ ఘర్షణ కర్ణాటక ఫీల్డర్లలో మరింత ఉత్సాహాన్ని నింపినప్పటికీ, మ్యాచ్ మాత్రం చివరి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగింది. హుబ్లీలో జరుగుతున్న ఈ ఫైనల్ పోరులో ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా పోరాడుతున్నాయి.

## టర్కీలో ఓ అరుదైన సంఘటన పక్షికి సీపీఆర్ చేసిన ఫుట్‌బాల్ ప్లేయర్









టర్కీ లో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా బంతి తగిలి గాయపడిన సీగల్ పక్షికి ఆటగాడు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇస్తాంబుల్ ఫస్ట్ అమెచ్యూర్ లీగ్‌లో భాగంగా ఇస్తాంబుల్ యుర్డమ్ స్పోర్- మెవ్లానాకపి గుజెల్‌హిసార్ జట్లు ప్లే ఆఫ్ ఫైనల్‌లో తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ జరుగుతుండగా గోల్ కీపర్ ముహమ్మెత్ కొట్టిన బంతి అక్కడే ఎగురుతున్న సీగల్ పక్షికి బలంగా తగిలింది. వెంటనే అది మైదానంలోనే కుప్పకూలింది. ఇస్తాంబుల్ కెప్టెన్ కాటన్ హుటాహుటిన పక్షి దగ్గరికి చూశాడు. శ్వాస తీసుకోవడం లేదని గమనించి వెంటనే సీపీఆర్ చేసి కాపాడాడు. అక్కడే వైద్య బృందానికి సీగల్‌ను అప్పగించాడు. ఈ విషయంపై కాటన్ స్పందించాడు. 'మైదానంలో ఏదో పడుతున్నట్లు అనిపించింది. వెంటనే దగ్గరికి వెళ్లి చూసేసరికి అది సీగల్ పక్షి. బంతి బలంగా తాకడం వల్ల ఊపిరి తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంది. దీంతో సీపీఆర్ చేయాలని అనుకున్నా. అదృష్టం కొద్ది పక్షిలో కదలిక కనిపించింది. ఈ మ్యాచ్‌లో మేము ఓడిపోయినా.. ఛాంపియన్స్‌గా నిలివకపోయినా ఓ ప్రాణాన్ని కాపాడటమే ముఖ్యమని భావించాను' అని కాటన్ వెల్లడించాడు. మ్యాచ్ కామేంటేటర్ స్పందిస్తూ.. 'ఇది ఫుట్‌బాల్ చరిత్రలోనే అరుదైన క్షణం' అంటూ వ్యాఖ్యానించాడు. సీగల్ పక్షిని పరీక్షించిన వైద్య బృందం.. దాని రెక్కలకు గాయమైందని ఎలాంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. కాగా కాటన్ చేసిన పనికి నెట్టింట ప్రశంసల జల్లు కురుస్తోంది.


## రంజీ ట్రోఫీ ఫైనల్.. రెండో రోజు ఆట



రంజీ ట్రోఫీ ఫైనల్‌లో భాగంగా కర్ణాటక-జమ్ము కశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తోన్న జమ్ము జట్టు అదరగొడుతుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 527 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 117 పరుగులతో అజేయంగా ఉన్న శుభమ్ పుందిర్.. రెండో రోజు మరో నాలుగు పరుగులు జోడించి 121 పరుగులకు ఔటయ్యాడు. కాగా ఇప్పటికి వరకు ఓ సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. కర్ణాటక బౌలర్లు ఎంత శ్రమించినా జమ్ము బ్యాటర్లను ఆలౌట్ చేయలేకపోతున్నారు. ప్రస్తుతం క్రీజులో సాహిల్ లోత్రా(57బి), అబిద్ ముస్తాక్(20బి) ఉన్నారు. ఓవర్‌నైట్ 284/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన జమ్ముకశ్మీర్.. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోయింది. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా డకౌట్‌కు వెళ్లిన కెప్టెన్ పరాస్ డోగ్రా(70) తిరిగి క్రీజులోకి వచ్చాడు. అతడు కన్హియా వాదవాన్(70)తో కలిసి ఏకంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్, శిఖర్ శెట్టి తలొక వికెట్ పడగొట్టారు.





# 'వారణాసి' సీన్స్ షూట్ చేసినట్లు చెప్పిన రాజమౌళి



అక్కినేని నాగార్జున, నిర్మాత శోభు యార్లగడ్డ కలిసి భారతదేశంలోనే అతిపెద్ద మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ ల్యాబ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఎస్.ఎస్.రాజమౌళి ఈ మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని లాంచ్ చేసి, దీనికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రం 'వారణాసి' కోసం ఇప్పటికే ఈ టెక్నాలజీని ఉపయోగించినట్లు వెల్లడించారు. ఇకపై విజువల్ వండర్స్ కోసం మన ఫిలిం మేకర్స్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని నాగార్జున, రాజమౌళి అన్నారు. తెలుగు సినిమా ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సత్తా చాటుతోంది. మన ఫిలిం మేకర్స్ హాలీవుడ్ రేంజ్ లో సినిమాలు తెరకెక్కిస్తున్నారు. ఎప్పటికప్పుడు సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ, బిగ్ స్క్రీన్ పై అద్భుతమైన చిత్రాలను ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఆధునిక టెక్నాలజీలో తెలుగు సినీ ఇండస్ట్రీ మరో ముందుడగు వేయడానికి 'అన్నపూర్ణ స్టూడియోస్' మార్గం సుగమం చేసింది. హాలీవుడ్ స్టూడియోలకే పరిమితమైన వరల్డ్ క్లాస్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో హాలీవుడ్ ఫిలిం మేకర్స్ విజువల్ వండర్స్ క్రియేట్ చేస్తున్న సంగతి తెలిసిందే. 'అవతార్' లాంటి సినిమాలు ఈ టెక్నాలజీ సాయంతోనే రూపొందించారు. ఈ సాంకేతికత కోసం తెలుగు మేకర్స్ ఇతర దేశాల స్టూడియోలపై ఆధారపడాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు భారతదేశంలోనే అతిపెద్ద మోషన్ & పెర్ఫార్మెన్స్ క్యాప్చర్ టెక్నాలజీని మోక్యాప్ ల్యాబ్' పేరుతో అక్కినేని నాగార్జునకు చెందిన అన్నపూర్ణ స్టూడియోస్ బుధవారం ప్రారంభించింది. అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన చేతుల మీదుగా ఈ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. అన్నపూర్ణ స్టూడియోస్, 'బాహుబలి' నిర్మాత శోభు యార్లగడ్డకు చెందిన మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాయి. రాజమౌళి గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని ప్రారంభించారు. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఆవిష్కరించారు. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ, రాజమౌళి సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా 'వారణాసి' అనే గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని కీలక సన్నివేశాలను అన్నపూర్ణ స్టూడియోస్‌లోని మోక్యాప్ ల్యాబ్'లోనే షూట్ చేసినట్టు రాజమౌళి తెలిపారు. ఫైనల్ గా హైదరాబాద్ లోనే వరల్డ్ క్లాస్ మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీ అందుబాటులోకి వచ్చినందుకు చాలా హ్యాపీగా ఉందని అన్నారు. భారతీయ సినీ ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నాగార్జున అభివర్ణించారు. ఇందులో గేమింగ్, యానిమేషన్, ఫీచర్ ఫిలిం మేకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. వరల్డ్ సినీ నిర్మాణ సంస్థలకు ఇండియా నుంచే అత్యుత్తమ టెక్నిషియన్స్ వెళ్తున్నారని, కానీ అలాంటి అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు అందుబాటులో ఉండటం లేదని రాజమౌళి ఈ సందర్భంగా అన్నారు. "బాహుబలి, ఈగ, వంటి సినిమాలు తెరకెక్కిస్తున్నప్పుడు.. మనకు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్యం ఉంటే ఇంకా బెస్ట్ గా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఎట్టకేలకు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ ఫిలిం మేకర్స్ ఆలోచనా ధోరణి అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియోలను సందర్శించా. ఏ అండ్ ఎం వరల్డ్ క్లాస్ టెక్నాలజీని అందిస్తోంది. ఆల్రెడీ 'వారణాసి' కోసం ఈ ఫెసిలిటీ వినియోగించుకుని కీలకమైన మోషన్ క్యాప్చర్ సీన్స్ తీశా. అవి అద్భుతంగా వచ్చాయి" అని రాజమౌళి చెప్పారు.



# ఏడేళ్లలో రూ.50లక్షల నుంచి రూ.25 కోట్ల రేంజ్‌కి..



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా సినీ ఇండస్ట్రీలో రాణించడం ఎంత కష్టమో ప్రదీప్ రంగనాథన్ ప్రయాణం చెబుతోంది. చిన్న జిరాక్స్ షాపులో పని చేస్తూ షార్ట్ ఫిల్మ్స్‌తో కెరీర్ ప్రారంభించిన ఆయన, 'కోమలి'తో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. 'లవ్ టుడే'తో హీరోగా సంచలనం సృష్టించి యూత్ స్టార్‌గా ఎదిగారు. వరుస విజయాలతో ఆయన మార్కెట్ అమాంతం పెరిగి, ఇప్పుడు పారితోషికం రూ. 25 కోట్ల వరకూ చేరిందని టాక్. సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా నిలబడటం అనేది చాలామందికి కలలా మారిపోతుంది. ప్రతిభ ఉన్నా సరైన అవకాశం దొరక్క వెనక్కి తగ్గే వారు ఎందరో. అయితే కొంతమంది మాత్రమే ఎలాగైనా కష్టపడి సాధించాలనే తపనతో ముందుకు సాగి తమ కలని నెరవేర్చుకుంటారు. అలాంటి వారిలో కోలీవుడ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పేరు ఇప్పుడు గట్టిగా వినిపిస్తోంది. సాధారణ మధ్యతరగతి యువకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం నేడు స్టార్ హీరో స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. చిన్నప్పటి నుంచే సినిమాలపై ఇష్టం పెంచుకున్న ప్రదీప్, తన తండ్రి నడిపే చిన్న జిరాక్స్ షాపులో పనిచేస్తూనే అవకాశాల కోసం వెతికారు. ఖాళీ సమయాల్లో షార్ట్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తూ తన ప్రతిభను మెరుగుపరుచుకున్నారు. ఇంజనీరింగ్‌లో చదువుకుంటున్న రోజుల్లోనే 2015లో 'వాట్సాప్ కాదల్' అనే లఘు చిత్రాన్ని రూపొందించి నటన, ఎడిటింగ్, దర్శకత్వం అన్నింట్లోనూ తన సామర్థ్యాన్ని చూపించారు. ఈ షార్ట్ ఫిల్మ్స్ ద్వారానే ఆయనపై సినీ ఇండస్ట్రీ దృష్టి పడింది. దాని ఫలితంగానే 2019లో 'కోమలి' చిత్రంతో దర్శకుడిగా వెండితెరపై అడుగుపెట్టారు. తొలి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకుని తనదైన ముద్ర వేసుకున్నారు. ఆ సమయంలో ఆయనకు అందిన రెమ్యునరేషన్ రూ. 50 లక్షలే అయినా అది ఆయనకు పెద్ద గుర్తింపునిచ్చింది. దర్శకుడిగా విజయాన్ని అందుకున్న తర్వాత తనలోని నటుడిని ప్రేక్షకులకు పరిచయం చేయాలనుకున్న ప్రదీప్ స్వీయ దర్శకత్వంలో 'లవ్ టుడే' మూవీని తెరకెక్కించారు. ఆ సినిమా విడుదలయ్యాక ప్రదీప్ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యూత్‌ను బలంగా కనెక్ట్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసి, ఆయన్ని హీరోగా కూడా నిలబెట్టింది. సుమారు 70 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత వచ్చిన 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' కూడా భారీ విజయాన్ని అందుకుని 150 కోట్ల మార్క్‌ను దాటింది. గతేడాది వచ్చిన ' డ్యూడ్ ' సినిమా కూడా 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది ప్రదీప్ రంగనాథన్‌ని స్టార్ హీరోల సరసన నిలబెట్టింది. ఈ వరుస విజయాలతో ప్రదీప్ రంగనాథన్ యూత్‌లో మినిమమ్ గ్యారెంటీ హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు. కథల ఎంపికలో కొత్తదనం, సహజ నటన, యూత్‌ను ఆకట్టుకునే డైలాగ్స్, మేనరిజం ఆయనకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ తెచ్చాయి. ముఖ్యంగా సోషల్ మీడియా తరం ఎమోషన్స్‌ని పట్టుకుని సినిమాలు చేయడంలో ఆయనకు ఉన్న పట్టు ట్రేడ్ వర్గాల్ని ఆశ్చర్యపరుస్తోంది. రెమ్యునరేషన్ పరంగా చూస్తే ఆయన ఎదుగుదల మరింత షాకింగ్‌కి గురిచేయక మానదు. తొలి సినిమా 'కోమలి'కి రూ. 50 లక్షలు తీసుకున్న ప్రదీప్, 'డ్యూడ్' సమయానికి రూ. 10 కోట్లకు పైగా పారితోషికం అందుకున్నట్లు సమాచారం. ఇప్పుడు ఆయన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని బడా బ్యానర్లు ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఇవ్వడానికి ముందుకొస్తున్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఏడేళ్లలో ఈ స్థాయి జంప్ సాధించడం నిజంగా అరుదైన విషయమే.

# వివాహం బంధంతో ఒక్కటైన విజయ్-రష్మిక..



విజయ్ దేవరకొండఉరష్మిక మందానా వివాహం ఉదయ్‌పూర్‌లో ఘనంగా జరిగినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఉదయం 10:10కి హిందూ సంప్రదాయంలో విజయ్ తాళి కట్టగా, సాయంత్రం రష్మిక కుటుంబ కొడవ పద్ధతిలో మరోసారి పెళ్లి జరగనుందని సమాచారం. అత్యంత ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుక సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది . అభిమానులు "విరోష్" జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తిస్తున్నారు. మార్చి 4 న హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి . రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ , నేషనల్ క్రష్ రష్మిక మందానా వివాహం అట్టహాసంగా జరిగింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గురువారం (ఫిబ్రవరి 26, 2026) ఉదయం 10:10 గంటలకు విజయ్ దేవరకొండ, రష్మిక మెడలో తాళి కట్టి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అత్యంత ప్రైవేట్‌గా నిర్వహించిన ఈ వేడుకకు ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు తెలుస్తోంది. సంప్రదాయం, ఆచారం, ఆత్మీయతల మేళవింపుగా జరిగిన ఈ పెళ్లి ఏర్పాట్లు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సోషల్ మీడియాలో (చఎఅ=శీంష్ట్ర-ఔవనఎఱఅస్త్ర) హ్యాష్‌ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. రెండు సంస్కృతుల కలయికగా జరగడం ఈ వివాహ వేడుక ప్రత్యేకతగా నిలుస్తోంది. ఉదయం విజయ్ వైపు నుంచి హిందూ సంప్రదాయ పద్ధతిలో పెళ్లి నిర్వహించగా, సాయంత్రం 4:30 గంటలకు రష్మిక కుటుంబ సంప్రదాయం అయిన కొడవ పద్ధతిలో మరోసారి వివాహం జరగనున్నట్లు సమాచారం. రష్మిక కొడవ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో వారి సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. పెళ్లి వేడుకల భాగంగా 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో సరదాగా చిన్న క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అలాగే బుధవారం జరిగిన హల్దీ వేడుక ఫోటోలు కూడా నెట్టింట షేర్ అవుతున్నాయి. విజయ్ఉ రష్మికల పెళ్లి వార్త బయటకు రావడంతో అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెబుతున్నారు. సినీ ప్రముఖులు, ఫ్యాన్స్ క్లబ్‌లు ప్రత్యేక పోస్టర్లతో ఈ జంటకు అభినందనలు తెలుపుతున్నారు. "విరోష్" పేరుతో ఈ జంటకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరోసారి స్పష్టమైంది. ఏడేళ్ల ప్రేమ ప్రయాణం తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారనే భావనతో అభిమానులు భావోద్వేగ పోస్టులు పెడుతున్నారు. ఆసక్తికరంగా, వీరిద్దరి మధ్య ఏజ్ గ్యాప్ కూడా ఏడేళ్లే కావడం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. వివాహం అనంతరం హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మార్చి 4న సాయంత్రం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఇప్పటికే సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులకు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా ఉండటంతో ఈ రిసెప్షన్‌పై కూడా భారీ ఆసక్తి నెలకొంది. విజయ్ దేవరకొండఉరష్మిక ప్రేమకథ 2018లో వచ్చిన 'గీత గోవిందం' షూటింగ్ సమయంలో మొదలైందని సినీ వర్గాల్లో చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ఆ తర్వాత 'డియర్ కామ్రేడ్'తో వారి అనుబంధం మరింత బలపడింది. ఎన్నో ఊహాగానాల తర్వాత ఇప్పుడు ఈ జంట పెళ్లి పీటలెక్కడం సినీ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com